3329
~~139~~

**II**

Total No. of Questions – 10
Total No. of Printed Pages - 4

Regd. No. | | | | | | | | | | |

## Part - III
## TELUGU, Paper - I
### (Modern Language)

Time : 3 Hours] [Max. Marks : 100

సూచన : ప్రశ్న పత్రము ప్రకారము వరుస క్రమంలోనే సమాధానాలు రాయండి.

I. (అ) ఈ క్రింది పద్యములలో ఒక దానికి సమగ్ర వ్యాఖ్య వ్రాయండి. 1 × 8 = 8

(1) విద్య నిగూఢ గుప్తమగు విత్తము రూపము పూరుషాళికిన్
విద్య యశస్సు భోగకరి విద్య గురుండు విదేశ బంధుడున్
విద్య విశిష్ట దైవతము విద్యకు సాటి ధనంబు లేదిలన్
విద్య నృపాల పూజితము విద్య నెఱుంగని వాడు మర్త్యుడే.

(2) వనిత కుచ ద్వయంబు పయి వ్రాసిన కుంకుమ పత్ర భంగముల్
జనిత నితాంత ఘర్మ కణజాలము చేత( గరంగి మెల్ల మె
ల్లన వెలిపట్టు పయ్యెద కెలంతుల జాఋట యొప్పెమానసం
బున నెలకొన్న క్రోధ రసమున్వడ పెట్టుచున్న కైవడిన్.

(ఆ) ఈ క్రింది వానిలో ఒక దానికి పాదభంగం లేకుండా పూరించండి. 1 × 4 = 4

(1) ఎడపక వాఙ్మనక్రియల - - - - - - నార్య ధర్మముల్.

(2) రణకండూభర - - - - - - - దివారాత్రముల్.

II. ఈ క్రింది వానిలో మూడింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు వ్రాయండి. $3 \times 4 = 12$

(1) నా కరుగరాని చోటు గలదే !

(2) పిచ్చుక గుంటు శైలమెక్క గోరుటయ్యె.

(3) ఈ శరీరంబు పరోపకారార్థము కదా.

(4) పెరటి చెట్టుగ నాటింతుఁ బెంపు గనుము.

(5) నాక దాచ కంతయుఁ జెపుమా !

(6) బ్రహ్మదేవుని వశమే.

III. ఈ క్రింది వానిలో ఒక దానికి 25 పంక్తులలో సమాధానం వ్రాయుము. $1 \times 8 = 8$

(1) ఎఱ్ఱన కవితా రీతులను విశ్లేషించుము.

(2) దమయంతిలో రాజహంస సంభాషించిన విధము వివరింపుము.

(3) కిరాతుడు పరివర్తన మొందిన విధానమును తెల్పుము.

IV. ఈ క్రింది వానిలో రెండింటికి 5 లేక 6 పంక్తులలో సంగ్రహ సమాధానాలు వ్రాయండి. $2 \times 4 = 8$

(1) సావిత్రి పతి భక్తిని వివరింపుము.

(2) త్రివిక్రముడు పుత్రుని దూషించిన విధము తెలుపుము.

(3) సత్యభామ కోపాన్ని పోగొట్టడానికి శ్రీకృష్ణుడు ఏమని ప్రతిజ్ఞ చేశాడు ?

(4) సజ్జన మైత్రి ఎటువంటిది ?

V. ఈ క్రింది వానిలో ఒక దానికి 25 పంక్తులలో సమాధానాలు వ్రాయుము. $1 \times 8 = 8$

(1) తెలుగు సాహిత్యంలో కానవచ్చే వైష్ణవ మత పాఠమ్యాన్ని వివరింపుము.

(2) త్యాగయ్య కృతుల లోని విశిష్టతను తెలపండి.

(3) తుది విన్నపము ప్రాముఖ్యమేమి ?

VI. ఈ క్రింది వానిలో రెండింటికి **5** లేక **6** పంక్తులలో సమాధానాలు వ్రాయండి. **2 × 4 = 8**

(1) కుందేలు – కోతుల కథ రాయండి.

(2) కైఫీయత్ అంటే ఏమిటో తెలుపండి.

(3) పాల్కురికి సోమన రచించిన రెండు గ్రంథాలను గురించి తెలియజేయండి.

(4) తటికుండ నామౌచిత్యాన్ని వివరించండి.

VII. ఈ క్రింది వానిలో రెండింటికి **20** పంక్తుల సమాధానం వ్రాయుము. **2 × 6 = 12**

(1) కవిని నిర్వచించండి.

(2) కావ్య హేతువులను పేర్కొనుము.

(3) కావ్య ప్రయోజనాలు వివరింపుము.

(4) కావ్య భేదాలను వివరింపుము.

VIII. ఈ క్రింది వానిలో రెండింటికి **20** పంక్తుల సమాధానం వ్రాయుము. **2 × 6 = 12**

(1) విమర్శకుని లక్షణాలను వివరించండి.

(2) విమర్శ భేదాలను వివరించండి.

(3) విమర్శ ప్రయోజనాలను తెలపండి.

(4) విమర్శ గురించి వ్రాయండి.

IX. (అ) ఈ క్రింది వానిలో ఒక దానికి లక్ష్య లక్షణ సమన్వయం చేయండి. **1 × 5 = 5**

(1) ఛేకానుప్రాసం

(2) శ్లేషాలంకారము

(3) అర్థాంతరన్యాసాలంకారము

(ఆ) ఈ క్రింది పద్యంలోని అలంకారాన్ని గుర్తించి, లక్షణంతో సమన్వయించండి. **1 × 5 = 5**

శ్రీనాథు వర్ణించు జిహ్వా జిహ్వా

X. (అ) ఈ క్రింది వానిలో ఒక దానికి లక్ష్య లక్షణ సమన్వయిం చేయండి. $1 \times 5 = 5$

(1) ఉత్పలమాల

(2) ద్విపద

(3) ఆటవెలది

(ఆ) ఈ క్రింది పద్యపాదమునకు గణ విభజన చేసి, యతి ప్రాసలను గుర్తించి, ఏ పద్యపాదమో తెల్పండి. $1 \times 5 = 5$

సంగీతంబు(గ విత్వతత్త్వమును సౌజన్యంబు భావంబు సం

---